بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 19. 02. 2021 (Telugu)**

**అంతర్గత బహిర్గతల విద్యలతో నిండియుండును అనే అంశంపై హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు రచనల ఆధారముగా విశ్వాస భరిత ఘట్టాల ప్రస్తావన.**

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 19. 02. 2021 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

**అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం -మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించారు:

అహ్మదియ్యా జమాఅత్‌లో ఫిబ్రవరి 20వ తేదిని ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సవముగా గుర్తుంచుకోవడం జరుగుతుంది. ఇదొక పెద్ద భవిష్యవాణి. అనేక రకాల ప్రత్యేకతలు ఆ భవిష్యవాణిలో పేర్కొనడం జరిగింది. అవి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాగ్దాత కుమారుడిలో ఉండునని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తెల్పినాడు. వాటిలో నుండి నేను ఈ రోజు అంతర్గత బహిర్గతల విద్యలతో నిండియుండును అనే అంశంపై హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు రచనల ఆధారముగా మీ ముందు ప్రస్తావించెదను.

వారు రజి 17 సంవత్సరాల వయస్సులో ఒక జల్సాలో దైవ ఏకత్వంను గూర్చి ఒక ప్రసంగించారు. ఆ ప్రసంగాన్ని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు తాలా అన్‌హు ఇది పూర్తిగా నూతనత్వంతో నిండి యున్నది అని తెల్పుచూ వారిని ప్రశంసించారు.

మార్చి 1907నాటికి వారికి 18 సంవత్సరాల వయస్సు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు "దైవాభిమానం" అనే శీర్షికపై ఒక గొప్ప ప్రసంగం చేశారు. దానిని తరువాత కాలంలో పుస్తక రూపంలో ప్రచురించారు. ఆ వ్యాసం ద్వారానే అల్లాహ్ తాలా వారికి యుక్త వయస్సులోకి అడుగు పెడుతున్న సమయంలోనే ఎంతగా అంతర్గత, బహిర్గత విద్యలను నేర్పించాడో మనకు అర్థమవుతుంది. వారు ఇలా తెల్పినారు: అల్లాహ్ తాలా మానవులను అభిమానించుకోవడం కోసమే పుట్టించాడు. అతడు పుట్టించడం గల కారణం, ఉద్దేశం ఏమిటనగా మానవుడు దేవుని ప్రేమతో నిండిపోవాలి. శాశ్వత జీవితాన్ని ప్రసాదించు ఆ సముద్రంలో ఎల్లప్పుడు ఈదుకుంటూ ఉండాలి. అభిమానం వలనే మనం పాపముల నుండి రక్షించబడుతాము, తమ ఆధ్యాత్మిక స్థాయిని పెంచుకోగలము. అభిమానమే దైవాన్ని గుర్తించుటకు కారణమవుతుంది. అభిమానం లేకుండా మనం దైవ వాస్తవికతను గాని, దైవ జ్ఞానమునుగాని పొందలేము.

చివరికి వారు ఇస్లాం యొక్క దేవుడు సజీవ దేవుడని నిరూపించుటకు కేవలం ఇస్లాం యొక్క దేవుడే దైవవాణి, సువార్త వాణుల ద్వారా ఏ విధముగానైతే గతంలో మార్గదర్శనం చేశాడో నేటికి మానవులకు మార్గదర్శనం చేస్తున్నాడు అని తెల్పినారు. ఇదే సజీవ దేవుని ప్రత్యేక విశిష్టత. మరల వారు ఇలా వ్రాసారు: నేను దైవాభిమానం అనే పదాన్ని ఎంతగా ఆలోచించాననగా, ఎంతో గొప్ప ఆరాధ్యదైవం అని ఎంతో స్వచ్ఛమైన అనుభూతి, అభిమానం మనస్సులో జనిస్తుంది. మన మనస్సులో ప్రకాశించునట్లుగా, మన మేథస్సులు వెలుగొందునట్లుగా మార్గదర్శనం చేయునట్టి ఒక గొప్ప అనుగ్రహం వైపు ఇస్లాం ధర్మం మనకు మార్గదర్శనం చేసింది. ఇస్లామీయ బోధనలు మన మనోగాయాలకు ఔషదముగా పని చేస్తాయి. ఒకవేళ ఇస్లాం ధర్మమే లేకున్నచో దేవుని ప్రమాణం! సత్యాన్వేషకులు ప్రాణాలు కోల్పోయేవారు. అభిమాన ఉత్సాహం కల్గియున్న వారి నడుములు విరిగిపోయేవి. ఒకే దేవుడిని ఆరాధించే

వ్యక్తి అతడు అభిమానించే ఉనికి అణువణువను చూస్తాడు అని, మనస్సులోని భావాలను అర్థం చేసుకోగలడని, వింటాడు, మాట్లాడుతాడు, తనను అభిమానించేవారికి ప్రతిఫలమును ఒసంగుటకు కూడ అతడు శక్తి మంతుడు అని గ్రహించినచో ఆ సమయంలో అభిమాని హృదయంలో ఆనందం వెల్లివిరుస్తుంది. ఒక ప్రత్యేక అనుభూతిని పొందుతాడు. అనగా మానవుడు ఆనందంను, ఒక ప్రత్యేక అనుభూతిని పొందుతాడు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు డిసంబర్ 28, 1908 నాటి జల్సాలో మనం ఏ విధముగా విజయంను సాధించగలము అనే అంశంపై ఒక గొప్ప ప్రసంగం చేశారు. ఆ భావాలన్ని 19 సంవత్సరాల ఒక నవ యువకుడివి. వారు మరల ఇలా తెల్పినారు: దేవుడు నన్ను ఎందుకు పుట్టించాడు అని ప్రతి ఒక్కరు ఆలోచించుకోవాలి. ప్రతి ఒక్కరు ఒక రోజున తప్పకుండా మరణించెదరు. కావున మరణించిన తరువాత ఏం జరుగుతుంది? అని చూసుకోవాలి. మానవుడు ఈ కొన్ని రోజుల జీవితం కొరకు ఇంతగా ప్రయత్నించినప్పుడు, జీవన ప్రణాళికలను రూపొందించుకన్నచో అనంతమైన జీవితం కొరకు ఎలాంటి ప్రయత్నం చేయవలసిన అవసరమే లేదా?. అనగా పరలోక జీవితం అనంతమైనది. అందకోసం ఎలాంటి ప్రయత్నం చేసుకోకూడదా?. అందుకోసం మనం ఎలాంటి ఏర్పాటు చేసుకోకూడదా?. ఖుర్‌ఆన్ కరీం బోధనలను అనుసరించి ఇందుకు సమాధానంను ఇచ్చారు. ఒక వ్యక్తి చిన్నపాటి వ్యాపారం చేసిన చాలా జాగ్రతలు తీసుకుంటాడు. అంతేగాకా ఎల్లప్పుడు ప్రయోజనంను చేకూర్చు, వాడుకలోకి వచ్చు సామాగ్రినే కొనుగోలు చేస్తుంటాడు. అలాంటప్పుడు మరి లక్షలు, కోట్లు గాకుండా అమితమైన లాభాపేక్ష కల్గించు వ్యాపారమును ఎందుకు చేయలేక పోవడం విచారం కాదా!.

మరల 1916లో అనగా ఖిలాఫత్‌ను అధిష్టించిన రెండు సంవత్సరాల తరువాత జల్సాలో దైవ స్మరణ అనే అంశంపై ప్రసంగించారు. అందులో వారు ఎంతో అద్భుతముగా మనస్సును హత్తుకునేలా దైవ నామ స్మరణ చేయు విధానాన్ని గూర్చి తెల్పినారు. దైవ నామ స్మరణ అనగా ఏమిటి?. దాని అవసరం, అవి ఎన్ని రకాలు, వాటి వలన ఎలాంటి లాభాలు చేకూరుతాయి అనే అంశాలను తెల్పినారు. స్మరణ నాలుగు రకాలుగా ఉంటుందని వారు తెలిపారు: మొదటి స్మరణ నమాజ్, రెండవ స్మరణ ఖుర్‌ఆన్ పారాయణం చేయడం, మూడవ స్మరణ దేవుని గుణగణాలను తెలియజేయడం, వాటిని పదే పదే గుర్తుచేసుకోవడం, వాటిని స్వీకరించడం, వాటిని వివరణాత్మకముగా తమ నోటితో వివరించడం, నాలుగవ స్మరణ దేవుని విశిష్టతలను, వేరుగా ఏకాంతంలో గుర్తు చేసుకుంటూ అర్థం చేసుకోవాలి. అదే విధముగా ప్రజలకు దైవ నామ స్మరణను ఆమోదింపజేసుకొను విధానంను, స్మరించుకొనుటకు ప్రత్యేకమైన సమయాన్ని గూర్చి కూడ తెలిపారు. ఆ ప్రసంగంలోనే వారు మహ్మూద్ స్థాయి వరకు తీసుకవెళ్ళునట్టి స్మరణను గూర్చి అనగా తహజ్జుద్ నమాజ్‌ను గూర్చి తెలుపుచూ క్రమం తప్పకుండా సలుపవలెనని సూచించారు.

అల్లాహ్ తాలా యొక్క దైవ సంరక్షణ లక్షణం ఈ ప్రపంచమంతటిని కాపాడుకుంటూ వస్తుంది. పటియాలలో హుజూర్ (రజి) ఈ ప్రసంగాన్ని చేశారు. ఆ ప్రసంగ సారాంశం ఈ విధముగా గలదు: పటియాలలో అక్టోబర్ 9, 1917 రోజున హుజూర్ రజి ఈ ప్రసంగాన్ని చేశారు. దైవ ఉనికిని, ఇస్లాం మరియు ఖుర్‌ఆన్ కరీం సత్యత మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిజాయితి ని దేవుని సంరక్షణ లక్షణం ఆధారముగా నిరూపించారు. ఈ క్రమంలో హుజూర్ ఇలా తెలిపారు: దేవుని విశిష్ట లక్షణాలు అతని ఉనికికి నిదర్శనాలు. అట్టి దైవ విశిష్టతలను పరిశీలించి చూసినచో, ఎల్లప్పుడు బహిర్గతము అయ్యే అట్టి అంత్యంత గొప్ప శక్తులను వీక్షించినచో తప్పకుండా విజ్ఞాన వంతుడు, దయామయుడు, కరుణామూర్తి వంటి ఒక గొప్ప ఉనికి ఉన్నదని స్వీకరించవలసి ఉంటుంది.తెలిపారు.

మరల వారు ఇస్లాంలో విభేధాల ప్రారంభం అనే శీర్షికతో ఒక ప్రసంగాన్ని చేశారు. ఈ ప్రసంగాన్ని వారు 1919లో మాడరన్ హిస్టోరికల్ సోసైటి లాహోర్‌లోని ఇస్లామీయ కాలేజీలో నిర్వహించిన ఒక సమావేశంలో ప్రసంగించారు. ఈ వ్యాస ప్రాధాన్యతను గూర్చి తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: ఇస్లాంలో విభేధాల పరంపర కు పునాది ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన 15 సంవత్సరాలకు పడింది. ఇస్లాంలోని విభేధాలకు కారకులు గొప్ప గొప్ప అనుచరులు అనే విషయం అసత్యం. హుజూర్ తమ ప్రసంగంలో హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ ప్రారంభ కాలపు స్థితిగతులను, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో హజ్రత్ ఉస్మాన్ రజి గారికి ఎలాంటి స్థాయి గౌరవాలు ఉండేవి. ఉపద్రవం ఎక్కడి నుండి పుట్టుకొచ్చింది. ఖిలాఫతే ఇస్లామీయ ఒక ధార్మిక వ్యవస్థ అని, అనుచరులను గూర్చిన చెడు అభిప్రాయాలు కల్పితమేనని మొ॥ అనేక అంశాలను ప్రస్తావించారు. ఆయా ఉపద్రవాలకు కారకులు, హజ్రత్ ఉస్మాన్ రజి కాలంలో అవి తలెత్తుటకు గల

కారణాలు, కారకులను గూర్చి కూడ తెలిపారు. ఉపద్రవ మూలకారకుడైన అబ్దుల్లాహ్ బిన్ సబా జీవిత సత్యాలు, ఆ కాలంలో కూఫా, బస్రా, సిరియా మరియు ఆ ప్రాంతాలలో నివసించే ప్రజల మానసిక తత్వాలను గూర్చి కూడ వివరముగా తెలిపారు. ఆ ప్రసంగం మొదటి సారి ప్రచురించబడినప్పుడు సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ ఏం.ఏ ఇస్లామీయ కాలేజ్ ప్రొఫేసర్ గారు తొలిపలుకులను వ్రాసారు. ఆ తొలిపలుకులలో వారు విజ్ఞాన వంతుడైన తండ్రికి విజ్ఞాన వంతుడైన కుమారుడు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారి పేరు ఈ ప్రసంగం చాలా గొప్పది అని చెప్పుటకు సరిపోతుంది అని అన్నారు. వాస్తవమేమనగా హజ్రత్ ఉస్మాన్‌రజి ఖిలాఫత్ కాలమును ఎన్ని సార్లు అధ్యాయం చేసినా అన్ని సార్లు మనకు ఆయా ఘటనలతో కూడిన ఈ వ్యాసం ఒక గుణపాఠంగా నిలుస్తుంది.

మరల వారు దైవఅభీష్టం (తఖ్దీరే ఇలాహి) అనే అంశంపై కూడ మస్జిద్ నూర్ ఖాదియాన్‌లో ఏర్పాటు చేసిన 1919 నాటి జల్సాలో ప్రసంగించారు. ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ ఇలా తెలిపారు: ఇది ఎలాంటి ప్రసంగం? విజ్ఞానానికే ఒక గొప్ప మకుటం వంటిది. ఖజా ఖదర్ సమస్య ప్రాధాన్యతను ,ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అహదీస్‌లను ప్రస్తావించిన తరువాత వారు, తఖ్దీర్‌ను విశ్వసించడం, అల్లాహ్ తాలా ఉనికిని విశ్వసించడం రెండు ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్న అంశం అని తమ అభిప్రాయమును వ్యక్త పరిచారు. ఆ తరువాత వారు ఖజా ఖదర్ పై ఉన్నటు వంటి భిన్నాభిప్రాయాలను గూర్చి వివరించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని కథనాల భావాలను సరైన విధానంలో వివరించారు. ఆ తరువాత ఖజా ఖదర్ అంశాన్ని అర్థం చేసుకోక పోవడం వలన మానవుడు నష్టపోయే పెద్ద పెద్ద విషయాలను గూర్చి వివరించారు. మరల సకల రూపాలు అనే సిద్ధాంతంలో ఉన్నటు వంటి లోపాలను తెలియపర్చుతూ ఆరు ఖుర్‌ఆన్ సూక్తుల ద్వారా ఎంతో సృజన్మాతకముగా, గట్టి ఆధారాలతో వారి సిద్ధాంతాన్ని రద్దు చేశారు. ఆ తరువాత దాని ఇతర అంశాలను కూడ అసత్యమని నిరూపించారు. దేవుడు ఏమి చేయలేడు, జరుగుతున్నవన్ని ముందే వ్రాసిపెట్టి ఉన్నాయనే వాదనలను ఆధారాలతో ఖండించారు. దైవజ్ఞానం, దైవ అభీష్టం అనే అంశాల కలయికల వలన మానవ ఆలోచనలు దారి తప్పిన విధానంను ఎంతో గొప్పగా విశ్లేషిస్తూ ఆ సమస్యను చాలా అద్భుతముగా వివరించారు. మరల హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మాహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు: ఈ ఉపన్యాసం తఖ్దీరే ఇలాహి లోని అన్ని సమస్యలను కూడ చర్చిస్తుంది. అనాధిగా, నూతనంగా తలెత్తుతున్న ఎన్నో ఆరోపణలకు సమాధానంను ఇచ్చారు. తఖ్దీర్ ప్రస్తావనలో వారు ఏడు ఆధ్యాత్మిక స్థాయిలను గూర్చి తెలియపరిచారు. తఖ్దీరే ఇలాహిని పూర్తిగా అర్థం చేసుకొని దాని హక్కులను పూర్తి స్థాయిలో చెల్లించినచో ఆ స్థాయిలు మానవునికి లభించును.

వారి మరో ఉపన్యాసము మలాఇకతుల్లాహ్ (దైవదూతలు) గలదు. 28 డిసెంబర్ 1920 వ తేదీన చేసినది. మస్జిదున్నూర్‌లో రెండు రోజులు ఈ ఉపన్యాసము చేశారు. పవిత్ర ఖుర్‌ఆన్ ఆధారంగా దైవదూతల వాస్తవికత, అవసరము, వారి రకాలు, వారి బాధ్యతలు, సేవలతో పాటు దైవదూతల ఉనికి గురించి నిదర్శనములు, వారి గురించి గల అనుమానాలు, విమర్శలకు వివరంగా గట్టి సమాధానాలు హుజూర్ ఇచ్చారు. ప్రసంగములో చివరలో దైవదూతలతో సంబంధము పెంచుకొనుట, వారి ద్వారా శుభము పొందుటకు ఎనిమిది మార్గాలను కూడ ప్రస్తావించారు.

దైవ ఉనికి అంశము గురించి వాస్తవాలు, విజ్ఞాన రహస్యములను చాలా పండిత రూపంలో ఎంతో చక్కగా వివరిస్తు 1921వ సం॥లో ప్రసంగించారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ తమ ఈ ప్రసంగములో దైవ ఉనికి గురించి ఎనిమిది నిదర్శనములు, వాటిపై తలెత్తే విమర్శలకు సమాధానములిచ్చారు. దైవ గుణములను ఆధారంగా చేసుకొని దైవ ఉనికిని నిదర్శనములతో సహా వివరించారు. దైవ గుణముల రకములను సైతం తెలిపారు. దైవ ఉనికి గురించి ఐరోపా వాసుల ఆలోచనలు, జర్తష్ఠీల అభిప్రాయములు, హిందువుల విశ్వాసములు, ఆర్యుల ఆలోచనలను ఇస్లాం సూచించిన దేవుని గురించి బోధనలను వివరంగా ప్రస్తావించారు. ఇంతేకాక హుజూర్ తమ ఉపాన్యసములో అన్యారాధన వాస్తవికత, దాని రకములను వివరిస్తు వాటిని ఖండించారు. దైవ దర్శనము, దైవ దర్శన స్థాయిలను, దాని లాభములను, దైవ దర్శనము పొందు పద్ధతి, మార్గములను కూడ వివరించారు.

వారు తుహ్ఫా షహ్జాద వేల్స్ నామమున వారు మరొక రచన 1921వ సం॥లో రచించారు. యువరాజు వేల్స్ భారత్ వచ్చినప్పుడు వారికి అందించబడినది. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ చాలా సంక్షిప్తంగా గొప్ప విజ్ఞానరూపంలో రచించిన ఈ పుస్తకములో వర్తమాన ప్రభుత్వముతో విశ్వసనీయతతో పాటు అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థాపకులు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సంక్షిప్త జీవిత చరిత్ర, అహ్మదియ్యా జమాఅత్ బోధనల

చరిత్ర, దాని స్థాపన ఉద్దేశమును వివరించారు. చివరలో పవిత్ర ప్రవక్త పద్ధతిని ఆచరిస్తు ఇంగ్లాండ్ ప్రభుత్వ కిరీటమునకు వారసులైన వారికి ఇస్లాం సందేశము చాలా ప్రభావిత రూపంలో అందిస్తు ఇస్లాం వైపు ఆహ్వానించారు. యువరాజు వేల్స్ హుజూర్ తరపున అందించబడిన కానుకను స్వీకరించారు. తమ ప్రధాన కార్యదర్శి ద్వారా కృతజ్ఞతలు కూడ తెలిపారు. తర్వాత తెలిసిన వివరముల ప్రకారము పుస్తకము చదువుతున్నప్పుడు కొన్ని చోట్ల వారి ముఖము గులాబ్ పుష్పము వలె ప్రకాశించేది. ఇలాగే వారి ఎడికాంగ్ ఇట్లు కూడ తెలిపిరి. పుస్తకము చదువుతున్నప్పుడు వారు ఒక్కోసారి అకస్మాత్తుగా నిలబడేవారు. ఆ సంఘటన జరిగిన కొంత కాలము తర్వాత వారు క్రైస్తవము పట్ల అనాసక్తిని ప్రదర్శించిరి.

అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం నామముతో 1924వ సం॥లో చేసిన వారి ఒక ప్రసంగముండెను. అనంతరం దాని సారాంశమును హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ సమక్షములో హజ్రత్ చౌధ్రి ముహమ్మద్ జఫ్రుల్లాహ్ ఖాన్ గారు ఈ కాన్ఫరెన్స్‌లో చదివి వినిపించారు. ఈ లెక్చర్ ఎంతటి గొప్ప రీతిలో అరుదైన తరహాలో వ్రాయబడెననగా క్రైస్తవుల పెద్ద పెద్ద నాయకులు కూడ అచేష్టులై ఇట్లనిరి. నిస్సందేహంగా ఈ వ్యాసములో ప్రస్తావించబడిన విషయములు శిక్షణ, నిదర్శనములను చాలా చక్కగా, అందమైన పద్ధతిలో అరుదైన తరహాలో వ్రాయబడెను. ఈ లెక్చర్ ద్వారా అల్లాహ్ తఆలా అహ్మదియ్యద్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం సందేశము ప్రపంచ మతాల పెద్ద పెద్ద నాయకులకు అందించు అవకాశము లభించినది.

సారాంశమేమనగా 18 సం॥ల నుండి 35 సంవత్సరముల మధ్య వయసలు వారు రచించిన విజ్ఞానవంతమైన వజ్రములలోని ఈ కొన్ని విషయములను నేను ప్రస్తావించాను. ఈ 17 సం॥ల కాలములో వారు ప్రస్తావించిన విషసయములలోని 50వ భాగము లేదా వందవ శాతం కూడ ప్రస్తావించలేక పోయాను. అల్లాహ్ తఆలా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు స్థాయి అంతస్థులను పెంచుగాక!

పాకిస్తాన్ పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా అక్కడి ప్రజలకు శాంతి, సంతృప్తి, నిలకడతో కూడిన జీవితము గడుపుటకు అనుగ్రహించుగాక! వ్యతిరేకుల దాడులు, కుట్రలను తమ కరుణతో నిశనము చేయుగాక!.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియ లహు వనష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |